ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పెద్దపల్లి జిల్లా వార్తలు

5★ సోమవారం 25 నవంబరు 2024

న్యూస్ బాక్స్

రేపు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మంథని, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంగళవారం శంఖుస్థాపన చేస్తారని ఇన్‌చార్జి డీపీఆర్‌వో ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సీఆర్ఆర్ నిధులు ఏడు కోట్ల రూపాయలతో నిర్మించబోతున్న ఖానాపూర్ పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి ఎల్ మడుగు డబుల్ రోడ్డు నిర్మాణానికి మంత్రి శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు మండలంలోని నాగారం గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు మంథనిలో జరిగే ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గొని అంగన్‌వాడీ పిల్లలకు నూతన దుస్తులు, ఫర్నీచర్‌ను పంపిణీ చేయనున్నారు.

నేడు లక్ష్మీనృసింహస్వామి జాతర హుండీల లెక్కింపు

పెద్దపల్లి రూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవునిపల్లి లక్ష్మీనృసింహ స్వామి బ్రహోత్సవాలు ఇటీవల నిర్వహించగా సోమవారం జాతర హుండీల లెక్కింపును చేపడుతున్నట్లు ఆలయ ఈవో ముద్దసాని శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్నట్లు తెలిపారు.

4న పెద్దపల్లిలో సీఎం సభ

- యువతతో విజయోత్సవ సభ
- గ్రూపు-4 అభ్యర్థులకు నియామకపత్రాల అందజేత
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా డిసెంబరు 4వ తేదీన పెద్దపల్లిలో యువతతో విజయోత్సవ సభ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. శనివారం మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది కాలంలో సాధించిన విజయాల గురించి ప్రభుత్వం విజయోత్సవాలు నిర్వహిస్తోంది. ఈ నెల 20న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడలో విజయోత్సవ సభ నిర్వహించారు. కరీంనగర్ పట్టణంలోనూ ఒక సభను నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ, అక్కడ కాకుండా పెద్దపల్లిలో యువతతో సభ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సభ సందర్భంగా గ్రూపు-4లో ఉద్యోగాలు సాధించిన దాదాపు తొమ్మిదివేల మందికి నియాకపత్రాలను అందజేయనున్నారు. సభ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేసే అవకాశం ఉంది.

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లిలో నిర్వహించిన సభకు రాహుల్‌గాంధితో కలిసి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ముఖ్యమంత్రి పాల్గొనే విజయోత్సవ సభను నూతన కలెక్టరేట్ కార్యాలయానికి ఎదురుగా గల గతంలో కేసీఆర్ సభ నిర్వహించిన స్థలంలోనే నిర్వహించాలని మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, అధికారులు నిర్ణయించారు. ఒకటి, రెండు రోజుల్లో మంత్రి సహ ఎమ్మెల్యేలు, అధికారులు స్థల పరిశీలన చేయనున్నారు. ఈ సభకు 50 వేల మందికి పైగా జనాలను తరలించాలని మంత్రి, ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. ఈ సభ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సభా ప్రాంగణంలోనే సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. మానేరుపై ఓదెల మండలం రూపునారాయణపేట వద్ద నిర్మించనున్న వంతెన నిర్మాణానికి 80 కోట్లు మంజూరైన విషయం తెలిసిందే. ఈ వంతెన పనులకు, న్యూఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు, రాఘవాపూర్ వద్ద 81 కోట్ల రూపాయలతో నిర్మించనున్న జిల్లా కోర్టు భవన సముదాయ నిర్మాణానికి, తదితర పనులకు శంకుస్థాపన చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే పెద్దపల్లిలో ఆర్టీసీ బస్ డిపోకు బస్టాండ్ వద్ద స్థలం కేటాయించారు. ఈ స్థలం తీసుకునేందుకు ఆర్టీసీ అధికారులు ఇంకా ముందుకు రాలేదు. సభకు ముందు ఆ ప్రక్రియ పూర్తి చేయించి డిపో మంజూరు చేయించి పనులకు సీఎంతో శంకుస్థాపన చేయించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు భావిస్తున్నారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఇంకా నిధులు మంజూరు కాలేదు. దీనికి సంబంధించిన ఫైల్ సీఎంవోలో ఉంది. నిధులు మంజూరు చేయించేందుకు ఎమ్మెల్యే సీఎంపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. సభకు ముందే నిధులు మంజూరైతే మాత్రం సీఎం రేవంత్‌రెడ్డితో రోడ్డు పనులకు శంకుస్థాపన చేయించే అవకాశాలున్నాయి. ఇవేగాకుండా మంథని, రామగుండం నియోజకవర్గాల్లో కూడా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే అవకాశాలు లేకపోలేదు. ఈ సభ ద్వారా రాష్ట్రంలో గల యువతకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. అలాగే సీఎం రాకతో జిల్లాకు వరాల జల్లు కురిసే అవకాశాలు ఉన్నాయి.



ఘనంగా సదర్ ఉత్సవం

- భారీగా తరలివచ్చిన జనం
- హాజరైన కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు

6

ఉత్సవానికి హాజరైన ప్రజలు



ప్రమాదాలకు నిలయంగా రాజీవ్ రహదారి

- రాంగ్ రూట్లో దూసుకువస్తున్న వాహనాలు

8

ప్రమాదానికి గురైన కారు (ఫైల్)

పెద్దపల్లి పట్టణాభివృద్ధికి కృషి చేస్తాం

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



పెద్దపల్లి పట్టణంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

పెద్దపల్లి టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి పట్టణ ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 15, 16, 17, 18 వార్డులల్లో రూ. 2.11 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టే సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల పనులను స్థానిక నాయకులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నెత్తెట్ల స్వరూప కొమురయ్య, రాజం మహంత, కొలిపాక సంధ్య చిరంజీవి, కొలిపాక శ్రీనివాస్, నూగిళ్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, సయ్యద్ మస్రత్, సుభాష్, శ్రీమాన్, తోట శంకర్, గంగుల వెంకటేష్, నామాని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

24 గంటల్లో రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ

పెద్దపల్లి రూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం సేకరించిన తక్షణమే రైతులకు ధాన్యం రశీదులు అందిస్తున్నామని, కొనుగోళ్లు జరిగిన 24 గంటల్లోనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం మండలంలోని రంగాపూర్, దేవునిపల్లి, అప్పన్నపేట వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ సన్నవడ్లకు క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ డబ్బులను ఐదు రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రతీ గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేస్తామని, రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతపండు సంపత్, మాజీ జడ్పీటీసీ బండారి రాంమూర్తి, మాజీ సర్పంచులు గంట లావణ్యా-రమేష్, మాజీ ఎంపీటీసీ కలబోయిన మహేందర్, కౌన్సిలర్లు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

కక్షిదారులకు సౌలభ్యంగా ఈ-సేవా కేంద్రాలు



కోర్టులో ఈ-సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జడ్జి దుర్గం గణేష్

సుల్తానాబాద్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కక్షిదారులకు డిజటల్ రూపంలో సేవలు అందించేందుకు ఈ సేవా కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని సుల్తానాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. సుల్తానాబాద్ కోర్టులో ఏర్పాటు చేసిన ఈ-సేవా కేంద్రాన్ని ఆదివారం జడ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సుప్రీంకోర్టు న్యాయమూర్తితో ఆదివారం తెలంగాణ వ్యాప్తంగా వర్చువల్ విధానం ద్వారా 65 కోర్టుల్లో ఈ-సేవా కేంద్రాలను ప్రారంభించనట్లు తెలిపారు. కక్షిదారులకు సంబంధించిన కేసు స్థితిగతులను, తదుపరి విచారణ తేదీలను, సంబంధిత విచారణలు స్వీకరించడం, సర్టిఫైడ్ కాపీల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం, ట్రాఫిక్ చలాన్లు జరిమానాలు ఆన్‌లైన్‌లో చెల్లించడం, ములాఖత్ ఆపాయింట్‌మెంట్ ద్వారా జైలులో ఉన్న బంధువులను కలవడానికి సహాయపడడం లాంటి పలు సేవలను ఈ సేవా కేంద్రం ద్వారా కక్షిదారులకు డిజటల్ రూపంలో అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ దూడం అంజనేయులు, ఎస్ఐ శ్రావణ్‌కుమార్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ధర్మారం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) తోటి స్నేహితుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడని తెలిసిన ఆ మిత్ర బృందం చలించిపోయింది. తలో కొంత పోగు చేసి, మృతుడి కుటుంబానికి 68 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి, 30 ఏళ్ల స్నేహ బంధానికి బాసటగా నిలిచారు. ధర్మారం మండలం కటికెనపల్లి గ్రామానికి చెందిన పెసరి స్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. కాగ పెసరి స్వామి ఇదే సంవత్సరం మార్చి నెలలో తన ఎస్సెస్సీ 1994 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళంలో కుంటుంబంతో కలిసి అందరితో ఆనందంగా గడిపాడు. వృత్తిరీత్య వంటలో నైపుణ్యం కలిగిన స్వామి, అతని భార్య స్వప్న అదే ఆత్మీయ సమ్మేళనంలో రుచికరమైన వంటలు చేసి అందరికి వడ్డించారు. ఇంతలో స్వామి మరణించాడని తెలిసిన మిత్ర బృందం తలో కొంత పోగు చేసి స్వామి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచారు. ఆదివారం కటికనపల్లి గ్రామంలోని అతని కుటుంబ సభ్యులను కలిసి ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో భీమేష్, శ్రీనివాస్ రెడ్డి, నూతి మల్లన్న, గణేష్ పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీల ఏర్పాటు

రామగిరి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పన్నూరులో కుంట రామచంద్రయ్య స్మారకార్థంగా ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలను ఆదివారం మాజీ ఎంపీటీసీ చిందం మహేష్, లొంకకేసారం మాజీ సర్పంచ్ ఎండీ మంజూర్ ప్రారంభించారు. గ్రామంలోని మెయిన్ సెంటర్‌లో రెండు, పన్నూరు గ్రామపంచాయతీలో రెండు చొప్పున ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముత్యాలు, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సమస్య పరిష్కారానికే పత్తిపాక రిజర్వాయర్

- గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులతోనే సాగు నీరు - బీఆర్ఎస్ నాయకులది గోబెల్స్ ప్రచారం - రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు





సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు, రిజర్వాయర్ గురించి వివరిస్తున్న కలెక్టర్

పెద్దపల్లి/ధర్మారం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్య పరిష్కారానికే పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం చేపట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన ఎమ్మెల్యేలు, అధికారలతో కలిసి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక గ్రామశివారులో ప్రతిపాదిత పత్తిపాక రిజర్వాయర్ స్థలాన్ని పరిశీలించి స్థానిక రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నీటి పారుదల శాఖాధికారులను రిజర్వాయర్ నిర్మాణానికి ఎంత భూసేకరణ చేయాలి, అందులో ప్రభుత్వ భూమి ఎంత, పట్టా భూములు ఎన్ని కావాలి, ఎన్ని టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మిస్తారు, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. తక్కువ భూసేకరణతో ఎక్కువ నీటిసామర్థ్యం ఉండేలా రిజర్వాయర్ నిర్మాణ డీపీఆర్‌ను రూపొందించాలని అధికారులకు మంత్రి సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం కోసం స్థానిక ప్రజాప్రతినిధులైన ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్‌కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కన్‌సింగ్ ప్రభుత్వంపై బాగా ఒత్తిడి తీసుకొని వచ్చారని గుర్తుచేశారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే రైతుల చిరకాల వాంఛ నెరవేరనున్నదని అన్నారు. కాంట్రాక్టర్ల జేబులు నింపడానికే గత ప్రభుత్వం ప్రాజెక్టులను రీ డిజైన్ చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులను, రిజర్వాయర్లను, చెక్ డ్యామ్‌లను నిర్మించామన్నారు. రైతులకు ప్రస్తుతం సాగు నీటిని అందిస్తున్న ఎస్సారెస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి, మిడ్ మానేరు, తదితర ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి, చొప్పదండి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 2 లక్షల 40 వేల ఎకరాల ఎస్సారెస్పీ ఆయకట్టు భూములను స్థిరీకరించడంతో పాటు మరో 10వేల నుంచి 20 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగు నీరందించడానికి పత్తిపాక రిజర్వాయర్‌ను చేపట్టనున్నామని తెలిపారు. ఈ రిజర్వాయర్ నిర్మాణానికి పత్తిపాక గ్రామరైతుల అభిప్రాయాలను తీసుకుని ముందుకు వెళ్తామన్నారు. రైతులు పండించిన వరి పంటకు మద్దతు ధర చెల్లించడంతో పాటు సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అల్లావుద్దీన్ అద్భుత దీపంలా రాష్ట్రం మారాలని బీఆర్ఎస్ నాయకులు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, అధికారం కోల్పోయిన బాధలో వారికి ఏమి మాట్లాడాలో తెలియడం లేదని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

● పత్తిపాకను నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం

పత్తిపాక రిజర్వాయర్ చేపడుతున్నామని మాయ మాటలు చెప్పి గత ప్రభుత్వం రైతులను మోసం చేసి నిర్లక్ష్యం చేసిందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణారావు, మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ విమర్శించారు. వారు విలేకరులతో మాట్లాడుతూ పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం వల్ల పెద్దపల్లి జిల్లాలోని కాలువ చివరి భూములకే కాకుండా ధర్మపురి, చొప్పదండి, కరీంనగర్ నియోజకవర్గాల్లోని భూములకు కూడా సాగు నీరందనున్నదని అన్నారు. గత ప్రభుత్వం పత్తిపాక రిజర్వాయర్‌ను నిర్మించకుండా నిర్లక్ష్యం చేసిందని, గజ్వేల్, సిద్దిపేట ప్రాంతానికి ఇక్కడి నీళ్లను తరలించుకునిపోయి ఇక్కడి రైతులకు అన్యాయం చేశారని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణాన్ని చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ డి వేణు, రామగుండం ఇరిగేషన్ సీఈ సుధాకర్ రెడ్డి, డీఈఈ రమేష్, ఆర్డీఓ బి గంగయ్య, అటవీ శాఖాధికారి శివయ్య, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

పెద్దపల్లి రూరల్ , నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామ వద్ద కుటుంబ సభ్యులు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా బైక్ అదుపు తప్పి బాలుడు కిందపడిపోగా అతడి పైనుంచి వెనుక వస్తున్న లారీ దూసుకెళ్లడంతో హర్షవర్ధన్ (11) అనే బాలుడు అక్కడికక్కడే మృతిచెందగా తల్లికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సుల్తానాబాద్ మండలం కందునూరిపల్లి గ్రామానికి చెందిన కొప్పుల శంకర్, అతని భార్య శైలజ, అతని కుమారుడు హర్షవర్దన్ ద్విచక్రవాహనంపై పెద్దపల్లి నుంచి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. ఈ క్రమంలో పెద్దకల్వల వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడటంతో వెనుకనుంచి వస్తున్న లారీ బాలుడి పైనుంచి దూసుకెళ్లింది. దీంతో బాలుడు హర్షవర్ధన్ అక్కడకక్కడే మృతిచెందగా తల్లికి గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి పెద్దపల్లి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు.

రహదారిపైనే ధాన్యం

ఎలిగేడు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లోకపేట్ గ్రామంలో రైతులు రహదారిపైనే ధాన్యం ఆరబోస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేసేందుకు ధూళికట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లడం లేదు. పొలాలకు సమీపంలో ఉన్న ఖాళీ స్థలాలు రహదారులపై ధాన్యాన్ని ఆరోబోస్తున్నారు. జిల్లా కేంద్రానికి వివిధ గ్రామాలనుంచి ద్విచక్రవాహనాలు, స్కూల్ బస్సులతోపాటు ఇతర వాహనాలు నిత్యం తిరుగుతుంటాయి. రహదారిపై ధాన్యం ఆరబోయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.



రహదారిపై ఆరబోసిన ధాన్యం



చీకటి దందాలకు చెక్

గంజాయి సరఫరాదారుల అరెస్టు చూపిస్తున్న పోలీసులు(ఫైల్)

- అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల ఉక్కుపాదం
- గంజాయి వినియోగం, విక్రయాలపై నిరంతర నిఘా
- రేషన్ బియ్యం, ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- పేకాట స్థావరాలపై దాడులు

మంథని, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మంథని ప్రాంతంలో చీకటి దందాలకు పోలీసులు చెక్ పెడుతున్నారు. యువతను పెడదారి పట్టించి వారి జీవితాలను నాశం చేస్తున్న గంజాయి స్మగ్లర్లు, రేషన్ బియ్యాన్ని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు, ఇసుక అక్రమ రవాణా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలపాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ నేతృత్వంలో మంథని సీఐ రాజు, ఎస్ఐలు రమేష్, చంద్రకుమార్, నరేష్‌లు తమ సిబ్బందితో కలిసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ దాడులు చేస్తున్నారు. దీంతో గంజాయి సరఫరా, క్రయవిక్రయాలు, రేషన్ బియ్య, ఇసుక అక్రమ రవాణాలాంటి పలు కేసులు మంథని పోలీసు స్టేషన్‌లో నమోదయ్యాయి. వీటిల్లో ప్రమేయం ఉన్న వారిని పదుల సంఖ్యలో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



పోలీసులు పట్టుకున్న రేషన్ బియ్యం (ఫైల్)

● 457.42 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం..

మంథని పోలీసు సర్కిల్ పరిధి నుంచి నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 457.42 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు వీటిక సంబంధించి 17 కేసులు నమోదు చేశారు. ఈ అక్రమ దందాలో 35 మంది నిందితులుగా ఉండగా, వారిలో 32 మంది అరెస్టు చేశారు. మరో 3 అరెస్టు చేయాల్సి ఉంది. మంథని పట్టణంతోపాటు సిరిపురం బ్యారేజీ సమీపంలో, పలుచోట్ల నిర్వహించిన తనిఖీల్లో రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న పలు వాహనాలను సీజ్ చేశారు. బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు.

7.91 కిలోల గంజాయి స్వాధీనం.. 20 మంది అరెస్టు

మంథని పోలీసు సర్కిల్ పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి పోలీసు స్టేషన్ల పరిధిలో కొద్ది నెలలుగా దాడులు చేసి 7.91 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటికి సంబంధించి 5 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 25 మంది నిందితులుగా ఉండగా, వారిలో 20 మందిని ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో 5 మంది అరెస్టు చేయాల్సి ఉంది. 40సార్లు వాహనాల తనిఖీలు చేపట్టారు. 12 హాట్ స్పాట్‌లను గుర్తించారు. గంజాయి సేవించడం, సరఫరా, రవాణా, క్రయవిక్రయాలతో సంబంధాలు ఉన్న 56 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు. కళాశాలు, గ్రామాల్లో సైతం ప్రత్యేక కార్యక్రమాల ద్వారా గంజాయి సేవించడం వలన కలిగే అనర్థాలపై యువతకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు.

● ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వాహనాలు సీజ్..

మంథని సర్కిల్ పరిధిలోని గోదావరి, మానేరు నదుల నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న 12 లారీలను, 17 ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. వీటి నుంచి ఇసుకను స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న 62 మందిపై కేసులు నమోదు చేశారు.

● పేకాటలో రూ.2.30లక్షలు స్వాధీనం..

సర్కిల్ పరిధిలోని పలు పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు చేశారు. వేర్వేరుగా నిర్వహించిన 8 దాడులు 58 మందిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. వీరి నుంచి 2.30 లక్షల నగదు, సెల్ ఫోన్లు, వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. 31 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు.

● అసాంఘిక కార్యకలాపాలపై చట్టపరంగా చర్యలు

- మడత రమేష్, గోదావరిఖని ఏసీపీ



సమాజానికి నష్టం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక కార్యకలపాలపై పోలీసు శాఖ పరంగా ఉక్కుపాదం మోపుతాం. రామగుండం సీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో గంజాయి రవాణా, సరఫరా, క్రయవిక్రయాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణాతోపాటు ఇతర చీకటి దందాలను కట్టడి చేయటానికి చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటాం. ఇలాంటి దందాలకు ఎవరు పాల్పడినాఉపేక్షించేది లేదు. ప్రధానంగా యువత, విద్యార్థులు గంజాయిలాంటి వ్యసనానికి దూరంగా ఉండాలి. ఎక్కడైనా గంజాయి క్రయవిక్రయాలు, సరఫరా, సేవించడం లాంటి సంఘటనలు వెంటనే సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తే వాటిని అడ్డుకుంటాం. మహిళలు, యువతుల రక్షణ కోసం షీటీంలు సమర్థవంతంగా పని చేస్తున్నాయి. యువత పాటు అందరు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలిగినా పోలీసులను ఆశ్రయించాలి.

క్రైం కార్నర్

చికిత్స పొందుతూ ఒకరి మృతి

గంగాధర, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పురుగుల మందు తాగిన గంగాధర మండల కేంద్రానికి చెందిన పొన్నాల అంజయ్య(55) అనే వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గంగాధరకు చెందిన పొన్నాల అంజయ్య ఇటీవల మధురానగర్‌లో కొత్త ఇంటిని కట్టుకున్నాడు. దీనికి 10లక్షల రూపాయల వరకు అప్పులు చేశాడు. అప్పులు ఎలా చెల్లించాలని మన స్తాపం చెందిన అంజయ్య ఈనెల 19న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించారు. పరిస్థితి విషమిం చి ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. అంజయ్య కుమారుడు రాజు ఫిర్యారు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కారును ఢీ కొన్న బస్సు .. తప్పిన ప్రమాదం

శంకరపట్నం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం కేశవపట్నం శివారులో కరీంనగర్-వరంగల్ రహదారిపై ఆదివారం ఓ ప్రైవేట్ టూరిస్టు బస్సు కారును వెనుక నుంచి ఢీ కొన్న ఘటన చోటు చేసుకుంది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కేశవప ట్నం గ్రామానికి చెందిన చింతం సత్యనారాయణ తన కారులో అయ్యప్పస్వాములతో కలిసి కేశవపట్నం నుంచి వంకాయగూడెం శివారులో ఉన్న అయ్యప గుడికి వెళ్తున్నారు. ఈ క్రమంలో హుజూరాబాద్ వైపు నుంచి కరీంనగర్ వెళ్తున్న ఓ ప్రైవేట్ టూరిస్టు బస్సు కారును వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారు వెనుక భాగం ధ్వంసమైంది. కాగా కారులో ప్రయాణిస్తున్న వారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. చింతం సత్యనారాయణ ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

చోరీలకు పాల్పడుతున్న యువకుడి అరెస్టు

- రూ.6లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం



మాట్లాడుతున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

కోల్‌సిటీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): జల్సాల కోసం దొంగతనాలకు పాల్పడుతున్న ఓ యువకుడిని గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి ఆదివారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి ఆరు లక్షల రూపా యల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం గోదావరిఖని వన్‌టౌన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సీఐ అరెస్టు వివరాలను వెల్లడించారు. గోదావరిఖని రమేష్‌నగర్‌కు చెందిన ఐత వెంకటేష్(27) కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కారు నడుపుతూ వచ్చే డబ్బులతో మద్యానికి అలవాటు పడి అప్పులు చేసేవాడని, చేసిన అప్పులు తీరక దొంగతనాలు చేస్తున్నాడని సీఐ తెలిపారు. ఈ నెల 14న ద్వారకానగర్‌లో సింగరేణి ఉద్యోగి చిలుకలపెల్లి రమేష్ ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లగా గమనించిన వెంకటేష్ ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో బీరువాలోని నాలుగు తులాల బంగారం, 30తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లాడన్నారు. దొంగతనం చేసిన ఆభరణాలు తాకట్టుపెట్టి వచ్చిన డబ్బులతో జల్సా చేస్తుండగా సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించి పట్టుకున్నట్టు సీఐ పేర్కొన్నారు. కేసు ఛేదించిన ఎస్ఐ భూమేష్, క్రైమ్ పార్టీ కానిస్టేబుళ్లు తీట్ల శ్రీనివాస్, వెంకటేష్‌ను అభినందించారు.

గంజాయి విక్రయిస్తున్న ఒకరి అరెస్టు

ఎల్లారెడ్డిపేట, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో గంజాయి విక్రయించేందుకు వచ్చిన సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం కన్నేపల్లి గ్రామానికి చెందిన యువకుడు పబ్బతి రాహుల్‌ను అరెస్టు చేసినట్లు, అతడి వద్ద నుంచి 70 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రమాకాంత్ ఆదివారం తెలిపారు. ఎల్లారెడ్డిపేట శివారులోని దుమాల వంతెన వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా రాహుల్ అనుమానాస్పదంగా చిక్కాడని పేర్కొన్నారు. అదుపులోకి తీసుకొని విచారించగా కొంతకాలంగా ఎల్లారెడ్డిపేట సిరిసి ల్ల ప్రాంతాల్లో యువకులకు గంజాయి విక్రయిస్తున్నట్లు అంగీకరించాడని తెలిపారు. అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి 15 రోజు లు జైలు శిక్ష విధించారని వివరించారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

- 15 తులాల బంగారం, రెండు లక్షల నగదు అపహరణ

కమాన్‌పూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పోస్టాఫీస్ కాలనీలో తాళం వేసి ఉన్న ఇంట్లో తాళం పగలగొట్టి దొంగలు చొరబడి 15 తులాల బంగారం, రెండు లక్షల నగదును ఎత్తికెళ్లిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన అంజనీదేవి చికిత్స నిమిత్తం వారం రోజుల క్రితం మంచిర్యాల ఆసుపత్రికి వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారం, నగదు ఎత్తు కెళ్లారు. తిరిగి ఆదివారం సాయంత్రం ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉండటంతో లోపలికి వెళ్లి చూడగా బీరువాలో దుస్తులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. వెంటనే పోలీసులకు సమా చారం అందించారు. వారు ఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరుపై విచారణ జరుపుతున్నారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న ఒకరి రిమాండ్

సిరిసిల్ల క్రైం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మంలంలోని వట్టిపల్లెకు చెందిన గుగులోతు పాండును ఆదివారం రిమాండ్‌కు తరలించామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పాండు జీవనోపాధి కోసం 15 ఏళ్ల క్రితం జిల్లెలకు వచ్చి స్థిరపడ్డాడని, కొంత మందితో కలిసి ముఠాగా ఏర్పడి రేషన్ బియ్యం దందా నిర్వహిస్తున్నాడని పేర్కొన్నారు. జిల్లాలోని పలు మండలాల్లో రేషన్ బియ్యంను కొనుగోలుచేసి వాటిని మహారాష్ట్ర వంటి ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇల్లంతకుంట మండలం లోని కూనబోయినపల్లిలో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించి అరెస్టు చేశారన్నారు. పాండుపై జిల్లాలోని ముస్తాబాద్, తంగళ్లపల్లి, సిరిసిల్ల టౌన్, ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్‌లలో 12 కేసులు, సిద్దిపేట జిల్లాలో రెండు కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు.

అనారోగ్యంతో విద్యార్థిని మృతి

- ప్రిన్సిపాల్ నిర్లక్షమే కారణమని పోలీసులకు తల్లిదండ్రుల ఫిర్యాదు

జమ్మికుంట, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న వనపాకల నిత్యశ్రీ(15) అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున మృత్యువాత పడింది. కేజీబీవీ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్లనే తమ కుమార్తె మృతి చెందిందని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మొగుళ్లపల్లి మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన వనపాకల రవి-కవిత దంపతుల కుమార్తె నిత్యశ్రీ ఆరో తరగతి నుంచి కేజీబీవీలో చదువుతోంది. నిత్యశ్రీ తల్లిదండ్రులు ఉపాధి కోసం పట్టణంలోని కృష్ణాకాలనీలో నివాసం ఉంటున్నారు. ఈ నెల 17న నిత్యశ్రీ కాళ్లకు పుండ్లు కావడంతో ప్రిన్సిపాల్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తల్లిదండ్రులు అదే రోజు ఆస్పత్రికి తీసుకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. మరుసటి రోజు పాఠశాలలో దిగబెట్టారు. తిరిగి ఈ నెల 21న మళ్లీ జ్వరం రావడంతో కుటుంబ సభ్యులకు సిబ్బంది ఫోన్ ద్వారా సమాచారం అందించారు. శనివారం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించడంతో మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు సూచించారు. దీంతో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున మృతి చెందింది.. విషయం తెలుసుకున్న డీఈవో జనార్దన్ రావు పాఠశాలకు చేరుకొని విచారణ చేపట్టారు. ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్లే తమ కుమార్తె మృతి చెందిందని విద్యార్థిని తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ తెలిపారు.

మాజీ ఎంపీ గొట్టె భూపతి సతీమణి మృతి

కరీంనగర్ క్రైం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టె భూపతి భార్య శాంత (76) ఆదివారం మరణించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె కరీంనగర్‌లోని తన నివాసంలో మధ్యాహ్నం మరణించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లికి చెందిన గొట్టె భూపతి కరీంనగర్ మంకమ్మ తోటలో నివాసం ఉంటున్నారు.ఆయన ఎంపీగా, నేరెళ్ల ఎమ్మెల్యేగా రెండు విడుతలు పనిచేశారు. ఆయన కుమారుడు గొట్టె సుధీర్‌బాబు ప్రస్తుతం రాచకొండ పోలీస్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు.

సహారా ఇండియా బాధితులకు డబ్బులు చెల్లించాలి



బాధితులతో కలిసి ధర్నా చేస్తున్న సంఘ నాయకులు

కోరుట్ల, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): సహారా ఇండియాలో డిపాజిట్ చేసిన బాధితులకు వెంటనే డబ్బులు చెల్లించాలని బాధితుల సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు పూజిత డిమాండ్ చేశారు. ఆధివారం పట్టణంలోని సాయిబాబ దేవాలయంలో సహారా ఇండియాలో డిపాజిట్ చేసిన బాధితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ధర్నా చేప ట్టారు. ఈ సందర్భంగా గత పార్లమెంట్ ఎన్నికలో బాధితులకు డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రదాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట నిలబెట్టుకుని బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బాధితులు జక్కుల గణేష్, ముత్యాల నరేష్, రామస్వామి, నారాయణ, శ్రీనివాస్, సిరుపురం రాజు కుమార్, బోప్పరాతి పురుషోత్తం, అల్లె గంగాధర్, ప్రభాకర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి

సిరిసిల్ల టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో క్రీడాకారులు రాణించాలని బీఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలో రైజింగ్ ఫిట్నెస్, స్పోర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ జూనియర్స్ బాలబా లికలు, అండర్ - 19 విభాగం టోర్న మెంట్‌ను పారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరించి మన ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓట ములు సహజమన్నారు. హ్యాండ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యద ర్శి బవసవేణి లక్ష్మణ్, జిల్లా జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్, అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు, టోర్నమెంట్ నిర్వాహ కుడు ప్రేమ్, ముస్తాబాద్ మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, కృష్ణ హరి తదితరులు పాల్గొన్నారు.

కన్నతల్లి దహన సంస్కారాలు మరిచిన కూతుళ్లు

- అన్ని తానై నిర్వహించిన అనాథాశ్రమం నిర్వాహకుడు

రామడుగు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామంలో తల్లి మృతి చెందినా కూతుళ్లు దహన సంస్కారం చేసేందుకు ముందుకు రాలేదు. రామగుడు మండల వెదిర గ్రామానికి చెందిన దుర్గమ్మ(65) భర్త గతంలోనే మృతి చెందాడు. ఆమెకు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. అందిరికీ వివాహం చేసింది. కొంత కాలం పాటు స్థానికంగా కూలి పనులు చేసుకుంటూ జీవితం వెళ్లదీసింది. వృద్ధాప్యం మీద పడడంతో పనులు చేయలేక పోతున్నది. దీంతో వృద్ధాప్యంలో తనను కూతుళ్లు పట్టించుకోవడం లేదని, న్యాయం చేయాలని రామగుడు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లింది. పోలీసులు కూతుళ్లకు ఫోన్ చేస్తే తమకు తల్లికి సంబంధం లేదంటూ సమాధానం చెప్పారు. దీంతో పోలీసులే మండలం లోని వెలిచాల గ్రామంలోని స్పందన అనాథ ఆశ్రమంలో చేర్పించారు. దుర్గమ్మ ఇటీవల అనారోగ్యం బారిన పడింది. దీం తో ఆశ్రమం నిర్వాహకులు కరీంనగర్‌లోని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందింది. మృతి వార్తను కూతుళ్లకు ఆశ్రమ నిర్వాహకుడు మంచికట్ల శ్రీనివాస్ తెలియజేసినా వారు రాలేదు. దీంతో శ్రీనివాసే దుర్గమ్మకు దహన సంస్కారాలు నిర్వహించారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి కరాటే పోటీలు



విజేతలకు పతకాలు అందజేస్తున్న ఏసీపీ ఎం రమేష్

జ్యోతినగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎన్టీపీసీ టీవీ గార్డెన్స్‌లో ఆదివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) రాష్ట్రస్థాయి కరాటే పోటీలు ఉత్సాహంగా జరిగాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 200 మంది కరాటే క్రీడాకారులు (విద్యార్థులు) పాల్గొన్నారు. స్పయిరింగ్, డెమాన్‌స్ట్రేషన్(కటా) విభాగంలో పోటీలు ఉత్కంఠభరితంగా జరిగాయి. కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు మెడల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడుతుందని, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

మల్యాల, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాటిప ల్లి బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ టి.మానస తెలి పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో ఆదివారం కరీంన గర్‌లో నిర్వహించిన సీనియర్ బాలికల విభాగం ఖోఖో పోటీ లలో కె.మనుస్మిత, ఆర్.మనీషా, ఎస్.రేవతి, సీహెచ్ సంజన, ఏ.జస్మిక, ఎస్.సంజన ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు.

ఉమ్మడి జిల్లా సీనియర్స్ ఖో-ఖో జట్ల ఎంపికకు స్పందన



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డైట్ లెక్చరర్ లక్ష్మారెడ్డి

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 24 (ఆంధ్ర జ్యోతి): జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా సీనియర్స్ ఖో-ఖో జట్ల ఎంపిక పోటీలకు విశేష స్పందన లభించింది. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడి యంలో నిర్వహించిన ఈ పోటీలకు ఉమ్మడి జిల్లాలోని 85 మంది మహిళలు, 70 మంది పురుష క్రీడాకారులు హాజరయ్యారు. క్రీడాకారులకు వేర్వేరుగా ఖో-ఖో పోటీలను నిర్వహించారు. కరీంనగర్ డైట్ లెక్చరర్ లక్ష్మారెడ్డి పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఖో-ఖో పోటీల్లో రాణిం చడం అభినందనీయమన్నారు. క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు. జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సై మహేందర్ రావు పోటీల నిర్వహణను పర్యవేక్షించారు. ఈ పోటీల నిర్వహణలో జిల్లా ఖో-ఖో అసోసియేషన్ సభ్యులు చిట్టి తిరుపతి రెడ్డి, సీఐ కుమారస్వామి, వంగపల్లి సూర్యప్ర కాశ్, కట్ల సంతోష్, కరుణాకర్, డి ప్రసాద్, అంతర్జాతీయ ఖో-ఖో క్రీడాకారులు గెల్లు మధు కర్, పండుగ ఆనంద్, వెంకటేష్, జలంధర్, వ్యాయామ ఉపాధ్యాయులు యో గేష్, ఇక్బాల్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సదర్ ఉత్సవం

- భారీగా తరలివచ్చిన జనం
- హాజరైన కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు



మాట్లాడుతున్న కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు

కళ్యాణ్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖనిలో ఆదివారం రాత్రి సదర్ ఉత్సవం ఘనంగా జరిగింది. శ్రీకృష్ణయాదవ్ సంఘం నాయకుడు శ్రీధర్ ఆధ్వర్యంలో గోదా వరిఖని ప్రధాన చౌరస్తాలో సదర్ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గోదావరిఖనిలో సదర్ ఉత్స వం నిర్వహించడం ఆనందంగా ఉంద న్నారు. ఉత్సవం పండుగలా కనిపిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సదర్ ఉత్సవాన్ని అధికారికంగా ప్రకటించడం హర్షణీ యమ న్నారు. సదర్ ఉత్సవం అందరిని ఐకమ త్యంగా ఉండేలా తయారు చేస్తుందని, ఆత్మగౌరవంగా పెంపొందించేందుకు ఉపయోగ ఎడుతుందన్నారు. కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు హాజరై యాదవులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారీ దున్న పోతులను ప్రదర్శించారు. వాటిని చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. కార్యక్ర మంలో యాదవ సంఘాల నాయకులు మెండె లింగయ్య, మేకల సమ్మయ్య యాదవ్, గోపు ఐలయ్యయాదవ్, మేకల మల్లేషం, గుంపుల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



సదర్‌లో దున్నపోతును ప్రదర్శిస్తున్న నిర్వాహకులు

రాజన్నకు భక్తుల మొక్కులు



రాజన్నను దర్శించుకుంటున్న భక్తులు

వేములవాడ కల్చరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజన్న ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 50 వేల మందికి పైగా తరలివచ్చారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకొని ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. రాజన్నకు అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కును చెల్లించుకున్నారు. అనంతరం పార్వతిపరమేశ్వరులను దర్శించుకు న్నారు. అనుబంధ ఆలయాల్లో కుంకుమ పూజలు, కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన హోమంలో పాల్గొన్నారు. కార్తీక మాసం చివరి ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు వచ్చారు. ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించారు. అంతకుముందు కోడె మొక్కు క్యూలో భక్తులు నాలుగు గంటల సమయం పట్టింది.

వైభవం.. సామూహిక కార్తీక దీపోత్సవం

వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలోని కళావేదికలో ఏర్పాటు చేసిన సామూహిక కార్తీక దీపోత్సవం వైభవంగా కొనసాగుతోంది. ఆలయానికి వచ్చిన భక్తులు, పట్టణ మహిళలు పెద్ద సంఖ్యలో కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

ధర్మపురి క్షేత్రంలో కార్తీక సందడి



స్వామి వారిని దర్శనం చేసుకుంటున్న భక్తులు

ధర్మపురి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో ఆదివారం కార్తీక భక్తుల సందడి నెలకొంది. కార్తీక మాసం సందర్భంగా క్షేత్రానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. స్థానిక శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి, అనుబంధ శ్రీ రామలింగేశ్వ స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ పెరిగింది. గోదావరి నదిలో భక్తులు కార్తీక స్నానాలు ఆచరించారు. గోదావరి పౌరోహితులచే సంకల్పాది పూజలు చేయించుకున్నారు. నరసింహుని ఆలయంలో భక్తులు అభిషేకాది పూజలు, కుంకుమార్చన, స్వామి వారల నిత్య కళ్యాణం జరిపించి పూజలు చేశారు. ఆలయం ఆవరణలో గల ఉసిరిక చెట్టు చుట్టు ప్రదక్షిణాలు చేసి, లక్ష వత్తులు వెలిగించి, కార్తీక దామోదరుడిని పూజించారు. గోదావరి పౌరోహితులకు, బ్రాహ్మణులకు, అర్చకులకు దీప దానం చేసుకున్నారు. యమ ధర్మరాజు ఆలయం వద్ద గండ దీపంలో నూనె పోసి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. అందంగా పూలతో అలంకరించిన స్వామి వారలకు ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, అర్చకులు, నిత్య పూజలు, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాలు భక్తిగీతాలతో ప్రతి ధ్వనించాయి. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్చకులు, సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు సీహెచ్ రమణాచార్యా, నంబి నరసింహమూర్తి, అభిషేక్ పౌరోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్‌కుమార్, రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

23 రోజు ఘనంగా గోదావరి హారతి

కార్తీక మాసం పురస్కరించుకుని ధర్మపురి వద్ద గోదావరి హారతి 23 వ రోజు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం ఆరంభం నుండి లోక క్షేమార్థం, విశ్వ శాంతి కోసం జరిగే కార్యక్రమంలో భాగంగా ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు, మహిళలు మంగళ వాయిద్యాలు వెంటరాగా గోదావరి నది వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ మంత్రోచ్చరణల మధ్య అర్చకులు దేశం సుభిక్షంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ విశేష పూజలు జరిపారు. గంటల తరబడి రాత్రి వరకు నదీ మాతకు హారతి ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి వేళలో మహిళలు దొప్పలో దీపాలు వెలిగించి గోదావరి నదిలో వదిలి పుణ్యప్రాప్తి పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేదపండితులు పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, ఆలయ అభిషేక్ పౌరోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్‌కుమార్, రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

పీఆర్ ఇంజనీర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా జగదీశ్‌బాబు

కరీంనగర్ టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా పెండోట జగదీశ్‌బాబు ఎన్నికయ్యారు. ఆదివారం కరీంనగర్‌లోని తెలంగాణ పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ భవన్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్వసభ్య సమావేశం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెండోట జగదీశ్‌బాబు (ఏఈ, శ్రీరాంపూర్), జనరల్ సెక్రటరీగా జి.అంజనేయులు, వైస్ ప్రెసిడెంట్‌గా పి.శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎ.రాజశేఖర్, జాయింట్ సెక్రటరీగా ఎం.శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్.విజయసారధి, ట్రెజరర్‌గా కె.వెంకటేశం, సలహాదారుగా ఎం.వెంకటస్వామి, స్టేట్ ఈసీ మెంబర్‌గా డి.రవీంద్రనాథ్, ఆడిటర్‌గా ఎం.వరలక్ష్మి ఎన్నికైనట్లు ప్రకటించారు.

రామగుండం ఎన్టీపీసీకి అవార్డుల పంట

- ఆర్ఈడీకి లీడర్ సీఈవో, హెచ్ఆర్‌కు మరో నాలుగు అవార్డులు



హెచ్ఆర్ ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకుంటున్న విజయ్‌కుమార్, ప్రజ్ఞ

జ్యోతినగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీకి మరోసారి జాతీయస్థాయి అవార్డుల పంట పండింది. గోవాలో శనివారం రాత్రి జరిగిన అపెక్స్ ఇండియా ఫౌండేషన్ అవార్డుల కార్యక్రమంలో రామగుండం ప్రాజెక్టు అధికారులకు పురస్కారాలను అందజేశారు. ఎన్టీపీసీ ఆర్ఈడీ కేదార్ రంజన్ పాండుకు లీడర్ సీఈవో ఆఫ్ ద ఇయర్ 2024 అవార్డు, టెక్నాలజీ ఎక్స్‌లెన్స్ కేటగిరిలో ప్లాటినం అపెక్స్ అవార్డు, హెచ్ఆర్ ఎక్స్‌లెన్స్‌లో గోల్డ్ అవార్డు, ట్రైనింగ్ ఎక్స్‌లెన్స్ గోల్డ్ అవార్డు, సేఫ్టీ అండ్ ఆక్యుపేషనల్ హెల్త్‌లో గోల్డ్ అవార్డు లభించాయి. ఎన్టీపీసీ ఆర్ఈడీ కేదార్ రంజన్, ఏజీఎం(హెచ్ఆర్) విజయ్ కుమార్ సిక్దర్, అధికారి ప్రజ్ఞ అవార్డులను అందుకున్నారు.

చలితో జాగ్రత్త..

- జలుబు, ఫ్లూ విస్తరించే అవకాశం
- పిల్లలు, వృద్ధులకు సమస్యలు వచ్చే అవకాశం



కొద్ది రోజులుగా చలి తీవ్రత పెరుగుతోంది. చలికాలం అంటేనే జలుబు, ఫ్లూ ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా



చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. గుండె సంబంధిత సమస్యలతో బాధపడు తున్నవారు చలికి ఎక్కువగా ప్రభావితమవుతారు. శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

- సుభాష్‌నగర్, ఆంధ్రజ్యోతి

తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

- చిన్న పిల్లలకు రెగ్యులర్‌గా వ్యాక్సిన్స్ వేయించాలి. వ్యాక్సిన్స్‌తో కొన్ని సమస్యలను దూరం చేయవచ్చు. జలుబు, ఫ్లూ వంటివి కనిపించనపుడు వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. చలికాలం పిల్లలకు ఎక్కువగా ద్రవ పదార్థాలను అందించాలని వైద్యులు సూచిస్తున్నారు. పెద్దలలో ఆస్తమా, గుండె జబ్బులు ఉన్నవారు వారు రెగ్యులర్‌గా వాడే మందులు అందుబాటులో ఉంచు కోవాలి. దుమ్ము, ధూళి పనులకు దూరంగా ఉండాలి.
- వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలి. శరీర ఉష్ణోగ్రతలు తగ్గకుండా ఉన్ని దుస్తులను ధరించాలి. చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్ళకుండా చూసు కోవాలి. కాళ్ళు, చేతులను గోరువెచ్చని నీటితో కడుక్కో వాలి. బయటకు వెళ్ళేవారు మాస్క్, శానిటైజర్ వినియోగించాలి.



● సమతుల ఆహారం తీసుకోవాలి

రోగ నిరోధక వ్యవస్థను మెరుగు పరిచేందుకు విటమిన్లు, ఖనిజాలు అందించే ఆహారాన్ని తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. పుష్కలంగా పండ్లు, కూరగా యలు, సిట్రస్ పండ్లు, బ్రకోలి తినడం ఆరోగ్యానికి మంచిది. శరీరాన్ని రీహైడ్రేట్‌గా ఉంచేందుకు నీరు, హెర్బల్ టీలు, వెచ్చని సూపులు, తీసుకోవాలి.

● క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి

సాధారణ రోజుల్లో కంటే చలికాలం వ్యాయామం అనేది చాలా ముఖ్యం. శారీరక శ్రమ రోగ నిరోధకశక్తిని ఎంచుతుంది. చాలి కాలం బయట వ్యాయామం వీలు కాకపోతే ఇంట్లో యోగా, జిమ్ చేయాలి. బయట వ్యాయామం చేయాల్సి వస్తే వెచ్చటి దుస్తులు ధరించాలి.

వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి

-డాక్టర్ రఘురామన్, ఫిజీషియన్



చలికాలం రక్తనాళాలు దగ్గరకు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా గుండె, కిడ్నీ, ఆస్తమా వంటి సమస్యలు ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. జలుబు, ఫ్లూ లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టరు సంప్రదించాలి. బయటి ఆహారాన్ని తీసుకోకపోవడం మంచిది. వేడి ఆహారాన్ని తీసుకోవాలి.

పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలి



-డాక్టర్ అజయ్‌కుమార్, పిల్లల వైద్య నిపుణుడు

చలికాలం పిల్లలను అవసరమైతే తప్ప బయటకు తీసుకెళ్లకూడదు. శ్వాస సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. బయటకు వెళ్ళినపుడు మాస్క్ తప్పనిసరిగా ధరించాలి. జలుబు, ఫ్లూ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే ప్రమాదం

-డాక్టర్ సుమలత, చెస్ట్ ఫిజీషియన్



చలికాలంలో ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉంది. ఆస్తమా, సీవోపీడీ, బ్రాంకైటిస్, అలెర్జీ వంటి వ్యాధులు వస్తాయి. ఆస్తమా ఉన్న వారు మరింత అప్రమత్తంగా ఉండాలి. జలుబుతో బాధపడేవారిలో కొందరికి న్యుమోనియా బారిన పడే ప్రమాదం ఉంది. తప్పనిసరిగా మాస్కు ధరించాలి.

తెలంగాణలో ప్రజాస్వామ్యం ఖూనీ

- అబద్ధాలు ఆడడంలో సీఎంకు డబుల్ పీహెచ్‌డీ ఇవ్వొచ్చు - దేవుళ్లపై ఒట్టు పెట్టి మోసం చేసిన రేవంత్‌రెడ్డి - మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు



హుజూరాబాద్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్‌రావు

హుజూరాబాద్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అబద్ధాలు ఆడడంలో డబుల్ పీహెచ్‌డీ ఇవ్వొచ్చని అన్నారు. హుజూరాబాద్‌లో నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన దళితబంధు పథకం ద్వారా ఎంతో మంది దళితులు ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. రెండో విడత దళితబంధుపై కూడా ఫ్రీజింగ్ ఎత్తివేసి వెంటనే వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. దళితబంధు కోసం హుజూరా బాద్‌లో ధర్నాకు దిగిన దళిత కుటుంబాలకు అక్రమంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళితబంధు రెండో విడత డబ్బులు ఇచ్చే విషయంలో అసెంబ్లీలో మాట్లాడు తానన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పా రని అన్నారు. ఇకనైనా సీఎం రేవంత్‌రెడ్డి బుద్ధి తెచ్చుకొని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన విషయాన్ని మహారాష్ట్ర ప్రజలు గమనించి ఓడించారన్నారు. ముఖ్యమంత్రి ఎక్కడికెళ్లి ప్రచారం చేసిన అక్కడ ఓడిపోవడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏ ప్రాంతానికి వెళ్లిన అక్కడి సభలో దేవుళ్ల మీద ఒట్టు వేస్తూ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. దేవుళ్ల మీద ఒట్టు వేసి మోసం చేసిన ముఖ్యమంత్రికి ప్రజలను మోసం చేయడం పెద్ద పనేమీ కాదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తానని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు.బీఆర్ఎస్ హయాంలో కట్టిన కాళేశ్వరంతో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పంట పొలాలు సస్య శ్యామలమయ్యాని, వాటిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళేశ్వరం కూలిపోయిందని అపవాదం నెట్టారన్నారు. కూలిపోయిందని చెప్పిన కాళేశ్వరమే కాంగ్రెస్ పార్టీకి దీపమైందన్నారు. కాళేశ్వరం కూలిపోతే హైద్రాబాద్ ప్రజల మంచినీటి కోసం 20 టీఎంసీలు అవసరమవుతుందని, వెంటనే కాళేశ్వరం నుంచి టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి ఎలా చెప్పారని ప్రశ్నించారు. మూసీ నదిలో కూడా ఐదు టీఎంసీల నీళ్లతో కలుపుతానని ఎలా చెప్పారో చెప్పాలన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి కాళేశ్వరం కూలిందంటుంటే మరోవైపు వారి మంత్రులే గడచిన పదేళ్లలో తెలంగాణలో అత్యధికంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయని ఎలా చెబుతున్నారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నీళ్ల కోసం ఎన్నో ఆలోచనలు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటు చేసి లక్షల ఎకరాలకు నీళ్ల అందించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికి కేవలం 30లక్షల మెట్రిక్ టన్నుల పంట పండితే కేసీఆర్ పాలనలో పదేళ్లలో కోటి 54లక్షల మెట్రిక్ టన్నుల పంట పండిందన్నారు. స్వయంగా దేశ ప్రధాని లోక్‌సభలోనే నీళ్ల విషయంలో కేసీఆర్‌ను పొగిడారని గుర్తు చేశారు. లగచర్ల విషయంలో ముఖ్యమంత్రి అబద్ధం ఆడడానికి సిగ్గుండాలన్నారు. ముఖ్యమంత్రి ఇలాకాలోనే ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా రైతులు పోరాడుతున్నారన్నారు. జూలై 19, 2024 ఫార్మా సిటీకి గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు అని ఇలా చెబుతారన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటు చేసే భూముల్లో తొండలు కూడా గుడ్లు పెట్టవని ముఖ్యమంత్రి చెప్పిన మాటలు అబద్ధమని రైతులు స్వయంగా అక్కడ పచ్చని పొలాలు చూపుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన తొమ్మిది హామీల్లో ఒకటి కూడా పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్లు బండ శ్రీనివాస్, ఎర్రోల్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నిక

సుభాష్‌నగర్, నవంబరు24(ఆంధ్రజ్యోతి): తెలంగాణ డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా డివిజన్ అకౌంట్స్ ఆఫీసర్ అధ్యక్ష, కార్యదర్శులను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా వి చంద్రకళ, కార్యదర్శిగా ఎం వీణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా రామకృష్ణ, టీజీవో సంఘం నాయకుడు మడిపెల్లి కాళీచరణ్, టీఎన్‌జీవో సహాధ్యక్షుడు ఒంటెల రవీందర్‌రెడ్డి, కోశాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, రాజేశ్‌భరద్వాజ్, గంగారపు రమేశ్, పోలు కిషన్, లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత అటవీశాఖ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

మానకొండూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్-వరంగల్ అటవీశాఖ విశ్రాంత గెజిటెడ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మానకొండూర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాజీపేట పురుషోత్తం, ప్రధానకార్యదర్శిగా కే. మహేందర్ రాజు, ఉపాధ్యక్షులుగా అశోక్‌రావు, శ్రీనివాస్ రావు, సంయుక్త కార్యదర్శులుగా వి పురుషోత్తంరావు, బి. సమ్మిరెడ్డిని ఎన్నుకున్నారు. కోశాధికారిగా ఎం ప్రకాశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా నరేందర్‌రావు, దేవాచారి, కార్యవర్గ సభ్యులుగా ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రావు, నరేందర్, ఎంఎ వాహబ్, అశోక్, ప్రేమ్‌సాగర్, సాంబమూర్తి, షకీల్‌పాష, యాకయ్య, ముఖ్య సలహాదారు డిగా క్రిష్టారెడ్డి, సలహాదారుడిగా మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నేత భూపాల్

జ్యోతినగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మతోన్మా దాన్ని పెంచి పోషిస్తున్న బీజేపీ సర్కారుకు వ్యతిరేకం గా పోరాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కె భూ పాల్ అన్నారు. సీపీఎం మూడో జిల్లా మహాసభల సందర్భంగా ఆదివారం జరిగిన ప్రతినిధుల సభలో భూపాల్ ప్రసంగించారు. మతాన్ని అడ్డుపెట్టుకొని బీజేపీ దేశంలో రాజకీయం చేస్తోందని, ప్రజల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధికోసం బీజేపీ ప్రయ త్నిస్తున్నదని ఆరోపించారు. వివిధ మతాలు, కులాలు, భాషలు, సంస్కృతులతో భిన్నత్వంలో ఏక త్వంతో జీవిస్తున్న ప్రజల్లో బీజేపీ చిచ్చు పెట్టింద న్నారు. హిందూ రాజ్యాన్ని స్థాపించాలనే ఆర్ఎస్ఎస్ ఎజెండాను బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు ప్రయత్నిస్తోం దన్నారు. సనాతన ధర్మం అనే నినాదాన్ని తీసుకు వచ్చి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే కుట్రకు బీజేపీ తెరలేపిం దన్నారు. ఈ పరిస్థితుల్లో సామ్రాజ్యవాద సర్కారుకు వ్యతిరేకంగా, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. యువతను చైతన్యవంతుల్ని చేసి ఆ శక్తులపై పోరాటం చేసే విధంగా సీపీఎం శ్రేణులు కృషి చేయాలన్నారు.

● మహాసభలలో తీర్మానాలు..

సీపీఎం జిల్లా మహాసభల సందర్భంగా వివిధ తీర్మానాలను ఆమోదించారు. జిల్లాలో సమగ్రాభివృద్ధికి సీపీఎం కృషి చేస్తుందని తీర్మానించారు. కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానలకు వ్యతిరేకంగా ఈనెల 26న జిల్లా కేంద్రం, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టాలని, పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, చెక్ డ్యాంలు నిర్మించి రైతులకు సాగునీరు అందించాలని తీర్మారం చేశారు. కాంట్రాక్టు కార్మికులకు 26 వేల రూపాయ కనీస వేతనం చెల్లించాలని, పారిశ్రామిక ప్రాంతంలోని రాజీవ్ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మించాలని, రామగుండంలో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించాలని, రామగుండంలో విమానాశ్రయం, మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయాలని తదితర తీర్మానాలను చేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు టి జ్యోతి, జిల్లా కార్యదర్శి వై యాకయ్య, నాయకులు రామాచారి, ఎన్ బిక్షపతి, నాంసాని శంకర్, గీట్ల లక్ష్మారెడ్డి, రాఘవరెడ్డి, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు. కాగా సభకు ముందు పార్టీ సీనియర్ నేత, దివంగత సీతారం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు.

ఎట్టకేలకు మోక్షం

- సూరమ్మ చెరువు కాలువల పనులకు అనుమతి
- భూసేకరణకు నోటిఫికేషన్
- పరిహారం పంపిణీకి అధికారులు చర్యలు
- రూ. 10 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు



సూరమ్మ చెరువు

కథలాపూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కుడి, ఎడమ కాలువల నిర్మాణ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. మూడు మండలాల వరప్రదాయినిగా ఉన్న సూరమ్మ చెరువుకు కుడి, ఎడమ కాలువలు నిర్మిస్తే దాదాపు 45 వేల ఎకరాలు బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయి. ప్రభుత్వం భూసేకరణ నిమిత్తం నోటిఫికేషన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అధికార యంత్రాంగం నష్టపరిహారం పంపిణీ కోసం ఏర్పాట్లలో నిమగ్నమైంది. వాస్తవానికి 520 ఎకరాలకు సుమారు రు. 70 కోట్ల మేర నిధులు అవసరమని అధికార యంత్రాగం భావిస్తోంది. ఇటీవల రు. 10 కోట్లు పరిహారం నిమిత్తం మొదటి విడతగా విడుదల చేసి జిల్లా కలెక్టర్ ఖాతాకు జమ చేశారు. దీంతో యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు.

● 520 ఎకరాల భూములకు..

కుడి, ఎడమ కాలువల నిర్మాణంలో బీమారం, మేడిపల్లి, కథలాపూర్ మండలాల్లో 520 ఎకరాల భూమి రైతాంగం కోల్పోతు న్నారు. గత ప్రభుత్వంలోనే సర్వేలు పూర్తి చేసినప్పటికీ నష్ట పరిహారం విడుదలలో జాప్యం చేశారు. అయితే ఈ పనులను వెన్సా అనే కంపెనీ రు. 206 కోట్లతో పూర్తి చేయడానికి ఆరేళ్ల కిందటే ఒప్పందం కుదుర్చుకుని ఇప్పపల్లి శివారులో క్యాంపు ఏర్పాటు చేసుకున్నారు. ఇసుక సహా ఇతరత్రా మెటీరీయల్‌ను సిద్ధం చేసుకున్నప్పటికీ నష్టపరిహారం రైతులకు అందనిదే పనుల ప్రారంభానికి అవకాశం లేకుండా పోయింది. కలికోటలో 48 ఎకరాల 31గుంటలు, పోతారంలో 24.17 ఎకరాలు, తాండ్ర్యాలలో 42.22 ఎక రాలు, అంబారిపేటలో 73.03 ఎకరాలు, దుంపెటలో 28.02 ఎకరాలు, చింతకుంటలో 24.33 ఎకరాలు, గంబీ ర్‌పూర్‌లో 50.04 ఎకరాలు, ఇప్పపల్లిలో 39.11 ఎకరాలు, పోసానిపేటలో 20.17 ఎకరాలు, మేడిపల్లి మండలంలోని దమ్మన్నపేటలో 05.06 ఎకరాలు, బీమారం మండలంలోని మన్నెగూడెంలో 37.14 ఎకరాలు, గోవిందారంలో 104 ఎకరాలు, బీమారంలో 22.18 ఎకరాల భూమి కోల్పోతోంది. ఈ మధ్యకాలంలో భూముల క్రయవిక్రయాలు జరిపితే వారి వివరాలను రెవెన్యూ అధికారులు సేకరించడానికి చర్యలకు ఉపక్రమించారు. 60 రోజుల్లో రైతులు అభ్యంతరాలు తెలపడానికి అవకాశం ఇచ్చారు. గ్రామాల వారీగా సభలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఎకరానికి ప్రభుత్వ విలువ ప్రకారం ఎంత ధర ఇస్తారనేది ఇంకా నిర్ణయించలేదని తెలిసింది.



ఇసుకను సిద్ధం చేసుకున్న కాంట్రాక్టర్

న్యూస్ బాక్స్

సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా 'పూదరి'

రామగిరి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన పూదరి సత్యనారాయణ గౌడ్ ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్ ఎల్బీస్టేడియం ఫతేమైదాన్ క్లబ్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా కానుగంటి సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా రిక్కల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా మినం వికేష్‌కుమార్ ఎంపికయ్యారు. కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఉపాధ్యక్షుడిగా పూదరి సత్యనారాయణగౌడ్‌తో పాటు సంయుక్త కార్యదర్శిగా గన్ను విజయభాస్కర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యుడిగా కరుణాకర్‌రెడ్డి ఎంపికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సీఈవో ప్రేమ్‌రాజ్ శాలువాతో సత్కారించి మెమెంటోను అందజేశారు.

కార్తీకమాస వన మహోత్సవం

కమాన్‌పూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్‌లోని గల సాన గార్డెన్‌లో కార్తీకమాస వనమహోత్సవం ఘనంగా జరిగింది. పెద్దపల్లి జిల్లాలో గత 50 సంవత్సరాలుగా నివసిస్తూ ఆంధ్ర నుంచి వలస వచ్చిన కమ్మ కుల బంధువుల ఆధ్వర్యంలో జరిగింది. సుమారు 250ల మంది వన మహోత్సవంలో పాల్గొన్నారు. వన మహోత్సవంలో వ్యవసాయదారులు, సింగరేణి ఉద్యోగులు, ఎన్టీపీసీ, ఎఫ్‌సీఐ ప్రాంతాల నుంచి ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు. క్విజ్ పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కమ్మ కులస్తుల రాష్ట్ర సంఘం కమిటీ సభ్యుడు వేణుగోపాల్, నరసింహరావు, రవికుమార్, ముప్పారపు శ్రీనివాస్, యార్లగడ్డ వెంకట రాంబాబు, కట్ట రామారావు, వెంకటరమణ, సూర్యదేవర జ్యోతి, మండల వెంకటేశ్వరరావు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కాల్వశ్రీరాంపూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పాండవులగుట్ట సమీపంలో నిర్మించనున్న అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణానికి మొట్టపల్లి గ్రామానికి చెందిన జంగ నర్మదప్రభాకర్ రెడ్డి దంపతులు రెండు లక్షల పదహారువేల రూపాయలు విరాళంగా ఆదివారం అందించారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యు డు పెద్దిరెడ్డి వీరారెడ్డి, తిరుపతిరెడ్డి, సామిరెడ్డి, తదితరులకు చెక్కు అందజేశారు.

అడ్లూరి పరామర్శ

ధర్మారం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బద్దం సంజీవరెడ్డికి ఇటీవల అనారోగ్యంతో తలకు ఆపరేషన్ జరుగగా, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అతడిని ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని లక్ష్మణ్‌కుమార్ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ప్రమాదాలకు నిలయంగా రాజీవ్ రహదారి

- యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘిస్తున్న వాహనదారులు - రాంగ్ రూట్లో దూసుకువస్తున్న వాహనాలు



రాజీవ్ రహదారిపై అస్తవ్యస్తంగా వెళ్తున్న వాహనాలు

సుల్తానాబాద్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): తరుచు జరుగుతున్న ప్రమాదాలతో రాజీవ్ రహదారి రక్తసిక్తమవుతోంది. అనేక ప్రమాదాలు జరిగి ఎందరో అభాగ్యులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల కాలంలో రాజీవ్ రహదారి రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. అయినా ఇటు పోలీస్‌శాఖ కానీ అటు రహదారి నిర్వహణ సంస్థ వారు కానీ రోడ్డు నిబంధనల గురించి కానీ ప్రమాదాల నివారణ విషయంలో ఎలాంటి అవగాహన కల్పించడం లేదు. దీంతో ఎక్కువ శాతం ప్రమాదాలు రోడ్డు నిబంధనలు పాటించకోవడం వలనే జరుగుతున్నాయి. వీటివల్ల అనేక మంది చనిపోతున్నారు. గత నెలలో ఐదారుగురు ప్రాణాలు కోల్పోయారు.

● నిత్యం వేలాది వాహనాల రాకపోకలు

రాజీవ్ రహదారిపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రయాణికులను తీసుకువెళ్లే వివిధ రాష్ట్రాలు జిల్లాలకు చెందిన ఆర్టీసీ బస్సులే కాకుండా ఇతర ప్రైవేట్ వాహనాలు కార్లు టాక్సీలు ఎక్కువగా వెలుతుంటాయి. దానికి తోడు ఈ ప్రాంతంలోని క్వారీల నుంచి ఇసుక లారీలు పరిమితికి మించి ఇసుకతో రోడ్డుపై వెళ్తుంటాయి. బొగ్గు, ఎరువులు, సిమెంట్, ఇనుము, క్వారీ బండలు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ట్యాంకర్లు ఇలా అనేక భారీ ట్రాలీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇవన్నీ వేగంగా వెలుతుండడంతో కార్లు ఇతర ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి.

● రైసు మిల్లుల ప్రాంతంలో అధికంగా..

సుల్తానాబాద్ సమీపంలోనే వందలాది రైసు మిల్లుల ఉండడంతో ఆ మిల్లుల నుంచి నిత్యం వందలాది ధాన్యం లారీలు, బియ్యం లారీలు, ఊనుక, తవుడు ఇలా అనేక ఉత్పత్తులను తీసుకుని వచ్చే లారీలు పెద్ద సంఖ్యలో ఉంటాయి. వీటిలో ఎక్కువ శాతం రాంగ్ రూట్‌లో వెలుతుంటాయి. ఇది గమనించని రాజీవ్ రహదారిపై నుంచి వేగంగా వచ్చే వాహనాలు ప్రమాదాలబారిన పడుతున్నాయి. ఆయా వాహనాల్లో ఉన్న వారంతా ప్రమాదాలు కోల్పోయిన ఉదంతాలు అనేకం జరిగాయి. దాంతో పాటు ఈ ప్రాంతంలో రోడ్డు పక్కనే వాహనాలు లారీలు నిలుపుతున్నారు. రాజీవ్ రహదారి నుంచి వస్తున్న వాహనాలకు ఇవి దగ్గరకు వస్తే కానీ కనిపించవు. దాంతో వేగాన్ని అదుపు చేయలేక నిలిచి ఉన్న వాహనాలలను ఢీకొంటున్నాయి. ఇలా జరిగిన అనేక ప్రమాదాల్లో కూడా సుల్తానాబాద్ ప్రాంతంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు.

● ప్రతీ సీజన్‌లో ప్రమాదాలు..

ప్రతీ వ్యవసాయ సీజన్ ప్రారంభంలో రైస్‌మిల్లుల ప్రాంతం ప్రమాదాలకు నిలయంగా మారుతుంది. వివిధ గ్రామాల నుంచి రైతులు తమతమ ధాన్యం ఉత్పత్తులను, ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి లోడ్ చేసుకుని వస్తున్న లారీలు ఎక్కువ శాతం రాంగ్ రూట్‌లోనే వస్తున్నాయి. మరోవైపు ఆయా మిల్లులో దిగుమతి చేసుకున్న తర్వాత కూడా ఆవి రాంగ్ రూట్లోనే తిరిగి రాజీవ్ రహదారిని చేరుతున్నాయి. ఈ ప్రక్రియలో రాజీవ్ రహదారి నుంచి ఎదురుగా వచ్చే వాహనాలు వీటిని ఢీకొంటున్నాయి. చిన్నచిన్న నిర్లక్ష్యంతోనే అనేక ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరుతున్నా వాటిని నివారించడంలో అధికారులు విఫలం అవుతున్నారు.

● యూ టర్న్‌ల వద్ద ప్రమాదాలు

వాహనదారులకు అవగాహన లేకపోవడం వలన రాజీవ్ రహదారిపై ఉన్న అనేక యూ టర్న్‌ల వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాజీవ్ రహదారి దుబ్బపల్లి గ్రామం నుంచి ప్రారంభమవుతుంది. ఇలా దుబ్బపల్లి వద్ద యూ టర్న్ చేసుకుని పలు గ్రామాలకు వెళ్తుంటారు. కానీ రోడ్డుకు ఇరువైపులా వస్తున్న వాహనాలను గమనించకుండా దాటడం వలన ప్రమాదాల పాలై ప్రాణాలు కోల్పోతున్నారు. దుబ్బపల్లి, భూపతిపూర్, గర్రెపల్లి, నర్సయ్యపల్లి, కాట్నపల్లి, శాస్త్రినగర్, ఐబీ చౌరస్తా, పూసాల చౌరస్తా, బస్టాండ్ వద్ద గల రెండు యూ టర్న్‌లు, చెరువు వద్ద, సుగ్లాంపల్లి, నారాయణపూర్ రోడ్డు, చిన్నకలువల ఇలా అనేక చోట్ల రాజీవ్ రహదారిపై ఉన్న యూ టర్న్‌ల వద్ద కూడా నిబంధనలు పాటించకపోవడం వలనే ప్రమాదాల పాలవుతున్నారు. ఇప్పటికైనా ప్రమాదాల నివారణకు అధికారులు నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



క్షీరాభిషేకం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కళ్యాణ్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): రామగుండంలో మెడికల్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేయడాన్ని హర్షిస్తూ ఆదివారం గోదావరిఖనిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మేయర్ బంగి అనీల్‌కుమార్, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ హాజరై మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, బీఆర్‌ఎస్ పాలనలో కేజీ టు పీజీ విద్య అని ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అసత్య ప్రకటనలు చేసి కాలయాపన చేశారన్నారు. రామగుండం ఎమ్మెల్యేగా మక్కాన్‌సింగ్ గెలిచిన తరువాత రామగుండాన్ని విద్యా హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. దానిలో భాగంగానే 60సీట్లతో మెడికల్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాల, రామగుండంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరయ్యాయని, దీని కోసం నిధులు కూడా కేటాయించారని చెప్పారు. అంతేకాకుండా రామగుండానికి పూర్వవైభవం తీసుకురావడంలో భాగంగా 2400 మెగావాట్ల ప్రాజెక్టును నెలకొల్పుతున్నారని, దీనికి త్వరలోనే శంకుస్థాపన జరుగుతుందన్నారు. అన్ని రంగాల్లో రామగుండాన్ని అభివృద్ధి చేయడమే మక్కాన్‌సింగ్ లక్ష్యమన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ఎండీ ముస్తాఫా, బాల రాజ్‌కుమార్, నాయకులు దీటి బాలరాజు, పాతిపెల్లి ఎల్లయ్య, బొమ్మక రాజేష్, గట్ల రమేష్, గడ్డం శ్రీనివాస్, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, శివ, సాంబమూర్తి, కౌటం సతీష్, అల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులను అడ్డుకున్న విద్యార్థి నాయకులు

కోల్‌సిటీటౌన్, నవంబర్ 24(ఆంధ్రజ్యోతి): సెలవు రోజుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖనిలోని రెండు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లోని ప్రత్యేక తరగతులను అడ్డుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రత్యేక తరగతుల పేరిట పాఠశాలల సెలవు రోజు కూడా పాఠశాలను నడిపిస్తూ విద్యార్థినీ, విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ నాయకులు చింటు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

26న నిరసనను విజయవంతం చేయండి

కళ్యాణ్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ అవలంబిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న దేశవ్యాప్తంగా తలపెట్టిన నిరసనలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నరేష్ పిలుపునిచ్చా రు. ఆదివారం గోదావరిఖని గాంధీనగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు కృష్ణ, కొమురయ్య రామకృష్ణ, రవికుమార్, శ్రీనివాస్, సాంబయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎన్‌సీసీ బాటలు

పెద్దపల్లి రూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎన్‌సీసీ బాటలు వేస్తుందని పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె లక్ష్మీనర్సయ్య అన్నారు. ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ ఎన్‌సీసీ కేడెట్లు సమాజ సేవ, విపత్తుల నిర్వహణల్లో మిగతా విద్యార్థుల కంటే ముందుండి కీలకపాత్ర వహిస్తున్నారన్నారు. ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ కంజర్ల శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఎన్‌సీసీని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని అప్పుడే భవిష్యత్తులో ప్రయోజకులుగా నిలబడగలుగుతారని అన్నారు. ఎన్‌సీసీ దినోత్సవ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలో భాగంగా ఎన్‌సీసీ క్యాడెట్లు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ నారాయణ, షకూర్, మురళి, శాలిని , తిరుపతి, సునిత, ఆర్ సునిత, అంజయ్య, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం



: పెద్దకల్వలలో సభ్యత్వ నమోదు చేయిస్తున్న సోమారపు లావణ్య

పెద్దపల్లి రూరల్ , నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : దేశం అభివృద్ధి చెందాలంటే ప్రధాని మోడీ తోనే సాధ్యమని బిజేపి మహిళ మోర్చ జిల్లా సభ్యత్వ ఇంఛార్జి సోమారపు లావణ్య అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దకల్వల గ్రామంలో ఇంటింటికి తిరిగి బిజేపి ప్రాథమిక సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ప్రధాని మోడి అమలు చేస్తున్న పథకాలు అర్హులైనా ప్రతి ఒక్కరికి అందుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ యాదవ్, పెద్దపల్లి సభ్యత్వ ప్రముఖ పోల్సాని సంపత్‌రావు, రామన్న , పెద్దపల్లి ఇంఛార్జి ఒల్లె తిరుపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి

పెద్దపల్లి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆశావహ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్దపల్లి పట్టణానికి విచ్చేసిన నరేందర్ రెడ్డికి స్థానిక యువకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 9వ తేదీ వరకు ఓటు ఎన్‌రోల్‌కు అవకాశం ఉందని, పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టభద్రుల సంక్షేమానికి, ఉద్యోగ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక విద్యావేత్తగా నిస్వార్థంగా సేవ చేయడానికి ముందుకు వచ్చానని అన్నారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కరించేందుకు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను భారీ మెజారిటీతో గెలిపించాలని నరేందర్ రెడ్డి కోరారు.

నేత్ర వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

ఓదెల, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎస్వీఎస్ పాఠశాలలో ఆదివారం మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య, చికిత్స శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు దత్త గౌడ్ సహకారంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన వైద్య శిబిరంలో దాదాపు 350 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 52 మందికి కంటి పొరలు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. వీరందరికీ ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్ మాట్లాడుతూ, కంటి సమస్యలున్న వారిని అలాగే కంటిలో ఎలాంటి సమస్యలు వచ్చిన వారికి చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో ఉచితంగా వారంలో కంటి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. అలాగే వారందరికీ ఉచిత భోజన సౌకర్యంతో పాటు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. గ్రామంలో ఉచిత శిబిరానికి హాజరు కాని వారు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని వాళ్లందరికీ కంటి పొరల ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యులు లగిశెట్టి వంశీ, ఆర్.ఎం.పి వైద్యుడు ఎండి సర్వర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కేశోరాంలో కార్మిక సంఘాల సమ్మె నోటీసు

పాలకుర్తి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): బసంత్‌నగర్ కేశోరాం కాంట్రాక్టు, పర్మినెంటు కార్మికులకు మెరుగైన బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల నాయకులు సమ్మె నోటీసును అందించారు. సోమవారం నుంచి సమ్మెకు వెళ్లనున్నట్లు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. ఇటీవల పర్మినెంటు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి 10 రోజుల పాటు రిలే నిరహరదీక్ష చేపట్టారు. అలాగే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కౌశిక హరి పలు దఫాలుగా ఇక్కడి కంపెని అధికారులతో చర్చలు జరిపారు. నల్ల బ్యాడ్జీలతో, టూల్ డౌన్ లాంటి సమ్మెలకు పూనుకున్నారు. ఎన్నిసార్లు చర్చలు జరిగినా, ఎన్నిరకాల ఆందోళనలు జరిగినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో ఆగ్రహించిన కార్మిక సంఘాలు, కార్మికులు సోమవారం నుంచి సమ్మెకు పిలుపునిచ్చారు. సమ్మె విజయవంతం కోసం రెండు సంఘాలు సన్నద్ధం అవుతున్నట్లు ఇక్కడ ప్రచారం జోరుగా సాగుతోంది. అలాగే కార్మిక సంఘాలు చేపట్టిన సమ్మెను నియంత్రించేందుకు కంపెనీ అధికారులు సైతం తమ తమ వ్యూహాల కు పదను పెడుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కర్ణాటక రాష్ట్రంలోని సేడం సిమెంటు కంపెనీ ఇస్తున్నట్లు ఇక్కడి కార్మికులకు సైతం 52 వేల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కంపెనీ అధికారులు మాత్రం చట్టబద్ధమైన బోనస్ 16,800 చెల్లించామని, కార్మికులు సంస్థను నిందించడం, అసత్య డిమాండ్లతో ప్లాంట్ ఆపరేసన్లకు అంతరాయం కలిగించడం సరికాదంటున్నారు. సమ్మెను నిలువరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

పందిళ్లలో అక్రమ పట్టా రద్దుచేసిన రెవెన్యూ అధికారులు



బోర్డు ఏర్పాటు చేస్తున్న అధికారులు

కాల్వశ్రీరాంపూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో గతంలో కాల్వశ్రీరాంపూర్‌లో పనిచేసన రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను అక్రమంగా పట్టాలు చేశారు. అందులో భాగంగా పందిళ్ల గ్రామంలో కుమార్ అనే వ్యక్తికి ప్రభుత్వ భూమిని నాలుగు ఎకరాల 20గుంటలు భూమిని అక్రమంగా పట్టా చేయడంతో గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ దాసరి రమేష్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ పట్టా భూమి విషయంపై సంబంధిత రెవెన్యూ అధికారులతో సర్వే నిర్వహించి గత రెవెన్యూ అధికారులు ఆవ్యక్తికి 805/3 సర్వే నంబర్లు అక్రమంగా పట్టా చేశాడని తేలడంతో ధరణిలో పేరు తొలగించి ప్రభుత్వ భూమిగా రెవెన్యూ అధికారులు బోర్డు కూడా ఏర్పాటు చేసి స్వాధీనం చేసుకున్నారు. అప్పటి రెవెన్యూ పందిళ్ల గ్రామంలో కుమార్‌తో పాటు మరికొంతమందికి అక్రమంగా పట్టాలు చేశాడని పందిళ్ల గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారులు మండంలోని పందిళ్లతో పాటు కాల్వశ్రీరాంపూర్, పెద్దరాతుపల్లి, ఇదిలాపూర్, కునారం, వెన్నంపల్లి గ్రామాలలో ఉన్న వందలాది ఎకరాలు ప్రభుత్వ భూములను అనర్హులకు పట్టాలు చేసినట్లు సమాచారం. కాల్వశ్రీరాంపూర్‌లో గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులు అసైన్మెంట్ కమిటీని పక్కనపెట్టి మండలంలోని ఆయా గ్రామాల్లో అనర్హులకు వ్యవసాయ భూములు పట్టాలు చేసినట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. ధరణి రాకముంది వ్యవసాయ భూములన్నీ తహసీల్దార్ల చేతులోనే ఉండేవి. దీంతో వారి ఇష్టానుసారంగా భూములు కట్టబెట్టారు. మండల కేంద్రంలోని పాండవుల గుట్ట ప్రాంతంలో గ్రామాల్లోని అనర్హులకు, పక్కగ్రామస్థులకు కూడా అప్పటి రెవెన్యూ అధికారులు పట్టాలు చేశారు. కొంతమంది బ్రోకర్ల సహాయంతో తహసీల్దార్‌లు వారి ఇష్టానుసారంగా వ్యవహరించి ప్రభుత్వ భూములను అక్రమంగా పట్టాలు చేసి సొమ్ము చేసుకున్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించి ప్రభుత్వ భూములపై దృష్టి సారిస్తే అనర్హులకు కట్టబెట్టిన ఎన్నో వ్యవసాయ భూములు బయటకు వస్తాయని మండల ప్రజలు సంబంధిత అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



సింగరేణి సమాచారం

ఐఎన్‌టీయూసీ నాయకుడికి సత్కారం

రామగిరి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఐఎన్‌టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మడ్డి రాజ్‌కుమార్‌ను ఆదివారం సెంటినరీకాలనీలోని శ్రీపాదభవన్‌లో ఐఎన్‌టీయుసి, కాంగ్రెస్ నాయకులు శాలువ, పూలదండలతో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తోటచంద్రయ్య, నాయకులు బర్లశ్రీనివాస్, ఆరెల్లికొంరయ్య, కొరుకొప్పుల తులసిరాంగౌడ్, ఫైదం వరప్రసాద్, మోత్కూరి అవినాష్‌గౌడ్, వేగొలపు శ్రీనివాస్, లక్ష్మణ్, రాజు, వీరవేని శ్రీనివాస్, పివిగౌడ్, గాజుల భూమయ్య, రాకేష్, అదిక సంఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుడి నిరసన

గోదావరిఖని, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ఓ సింగరేణి కార్మికుడు ప్రధాన కార్మిక సంఘం అగ్రనాయకుడి కారుకు అడ్డం పడుకుని ఆదివారం నిరసన తెలిపాడు. వివరాల్లోకి వెళితే ప్రధాన కార్మిక సంఘానికి సంబంధించిన నాయకుడు ఆదివారం ఆ యూనియన్‌కు సంబంధించిన ఇక్కడి కార్యాలయానికి వచ్చాడు. రెండు సంవత్సరాల క్రితం తనకు మెడికల్ అన్‌ఫిట్ చేయించి తనకు కొడుక్కు ఉద్యోగం పెట్టించమని కార్మిక సంఘం నాయకుడికి రూ.2లక్షలు ఇచ్చాడు. మరో రూ.2లక్షలు పని అయినంక ఇవ్వడానికి ఒప్పందం కుదుర్చుకున్నాడు. మెడికల్ అన్‌ఫిట్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. గత సంవత్సరం జరిగిన మెడికల్ బోర్డులో ఆ కార్మికుడు ఫిట్‌గా వైద్యులు నిర్ధారించారు. దీంతో మెడికల్ అన్‌ఫిట్‌కు అర్హత లేకుండాపోయింది. ఈ విషయమై సదరు కార్మికుడు ఆ నాయకున్ని ప్రశ్నించగా సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో గెలిస్తే పని చేయిస్తానని హామీ ఇచ్చాడు. ఇప్పటికీ ఆ కార్మికుడి మెడికల్ అన్‌ఫిట్ జరగలేదు. వచ్చే నెల ఆ కార్మికుడు రిటైర్ కానున్నాడు. ఇక మెడికల్ అన్‌ఫిట్ సాధ్యం కాదని తన డబ్బులు తనకు ఇవ్వాలని ఆ నాయకుడిని కార్యాలయంలోనే నిలదీశాడు. అయితే ఆ నాయకుడు నువ్వు నాకు డబ్బులే ఇవ్వలేదు గుళ్లో ప్రమాణం చేస్తావా అని అనడంతో కార్మికుడు ఆగ్రహంతో గొడవకు దిగాడు. దీంతో కార్యాలయంలో యూనియన్ నాయకులు, కార్మికులు అవక్కాయ్యారు. ఇంతలో ఆ నాయకుడు వెళ్లిపోయేందుకు తన వాహనంలో బయలు దేరుతుండగా సదరు కార్మికుడు కార్మిక సంఘం నాయకుడి వాహనానికి అడ్డంగా పడుకున్నాడు. దీంతో కొందరు నాయకులు, కార్మికులు అతన్ని పక్కకు తీసి, డబ్బులు తాము ఇస్తామని హామీ ఇస్తామనడంతో కార్మికుడు శాంతించాడు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పిన మహారాష్ట్ర ఓటర్లు

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్‌రెడ్డి

పెద్దపల్లిటౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఉచితాలు, అబద్దాల ప్రచారాన్ని మహారాష్ట్ర ప్రజలు తిరస్కరించి గుణపాఠం చెప్పారని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. మహరాష్ట్రతో పాటు దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీయ ఎన్డీఏ విజయదుందుభి మోగించిన సందర్భంగా ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్‌రెడ్డి మాట్లాడారు. ఆర్నెళ్ల క్రితం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ యూపీఏ మిత్రపక్షాల పట్ల దేశ ప్రజలు కొంత సానుభూతుని చూపారని, కానీ, అతి కొద్ది సమయంలోనే కాంగ్రెస్ పార్టీ కుటిలనీతిని అర్థం చేసుకున్న ప్రజలు ఆ పార్టీని బొంద పెట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయిన నావ అని అన్నారు. ఆ పార్టీని నమ్ముకున్న మిత్రపక్షాలను సైతం ముంచుతున్నదని ఎద్దేవా చేశారు. రానున్న రోజులన్నీ భారతీయ జనతా పార్టీవేనని, తెలంగాణలో అధికారంలో రావడం కోసం వ్యూహాత్మకంగా అడుగులువేస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నచిన్న సమస్యలు ఉన్నప్పటికీ అధిగమిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీపై ప్రజల్లో సంపూర్ణమైన నమ్మకం ఏర్పడిందని, దానిని బాసటగా చేసుకొని తెలంగాణాలో కమలం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలు, రైతులు, విద్యార్థులు, అన్నివర్గాల నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఇచ్చిన హామీలను మరిచి, నిలదీసిన ప్రజలను బెదిరింపులకు గురిచేయడం, దాడులకు పాల్పడటం చేస్తున్నారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు నిస్వార్థ సేవలను అందిస్తామని సురేష్‌రెడ్డి భరోసా ఇచ్చారు. సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు వేల్పుల రాజన్న పటేల్, దేవిడి రజినీకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాల, మాల ఉపకులాల మండల కన్వీనర్‌గా చిరంజీవి

ధర్మారం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ధర్మారం మండల మాల, మాల ఉప కులాల మండల కన్వీనర్‌గా ధర్మారం గ్రామానికి చెందిన ఓరెం చిరంజీవిని కుల సంఘ నాయకులు ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. కో కన్వీనర్లుగా ఐతే వెంకటస్వామి, దేవి కిషోర్, పొనగంటి కిషన్, బండి సురష్, గంధం మహిపాల్, తాళ్ల తిరుపతి, గంధం రాజయ్యలను ఎన్నుకున్నారు. డిసెంబరు 1వతేదిన జరిగే మాలల సింహ గర్జనకు మండలం నుంచి వీరి ఆధ్వర్యంలోనే మాల, మాల ఉపకులాల సంఘాల ప్రజలు సభకు హైదరాబద్ తరలి వెళ్లనున్నారు.

మానవుని జీవనానికి మొక్కలు దోహదం

ఎలిగేడు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మానవుని జీవనానికి మొక్కలు ఎంతగానో దోహదపడుతాయని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు సందవేణి ఒమేష్ అన్నారు. మండలంలోని ధూళికట్ట గ్రామంలో ఆదివారం స్వామి వివేకానంద వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏక్‌పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అంతర్గత, బహిర్గత రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

వాతావరణం కాలుష్యం కాకుండా ప్రతి ఒక్కరు తమ వంతుగా ఇంటి పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సాయిరాం, ఆదిత్య, సాగర్, రాహుల్, తరుణ్, రిషి పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయండి

కళ్యాణ్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మాలల ఐక్యతను చాటి చెప్పేందుకు డిసెంబర్ 1న మాల మహానాడు ఆధ్వర్యంలో తలపెట్టిన చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు బొమ్మక వెంకటేశ్వర్లు, దావు రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాల, మాదిగ ల ఉద్యమాల పురిటిగడ్డ గోదావరిఖని అని, 30 సంవత్సరాలుగా అందరం కలిసి ఉంటున్నామని, కానీ కొంత మంది తమ స్వార్థం కోసం మాల, మాదిగల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. మాలలకు కుల వృత్తిలేదని, విద్య, ఉద్యోగాల మీదనే ఆధారమని, కొంత మంది మాదిగలను రెచ్చగొడుతూ మాలల మీదికి ఉసిగొల్పడాన్ని ఖండిస్తున్నట్టు చెప్పారు. డిసెంబరు 1న జరిగే మాల మహానాడుకు రామగుండం నియోజకవర్గం నుంచి 50వేల మంది తరలివెళ్లనున్నట్టు తెలిపారు. విలేకరుల సమావేశంలో పిట్టల వెంకటి, దేవ వెంకటేషం, మొండయ్య, నగేష్, వెంకటి, నరేష్, లక్ష్మీనారాయణ, ఐలయ్య పాల్గొన్నారు.

కమాన్‌పూర్(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం మాలల సింహగర్జనకు సంబంధించిన పోస్టర్‌ను మాలల సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హైద్రాబాద్‌లో డిసెంబరు 1న మాలల సింహ గర్జన జరగనుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొవ్వొరి వేణు, జ్ఞాని, దార మధు, దాసరి రామస్వామి, పొనగంటి రాజనర్సు, గుర్రం లక్ష్మీమల్లు, అంబటి కనకయ్య, మట్ట నర్సయ్య, మట్ట రాజయ్య, భూపెల్లి మల్లేష్, గంధం కృష్ణ, ఆటో నర్సయ్య, కూనమల్ల రాజనర్సు ఉన్నారు.

పాలకుర్తి(ఆంధ్రజ్యోతి): మండలం పరిధిలోని బసంత్‌నగర్‌లో మాలల సింహగర్జన గోడపత్రికను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లాడుతూ.. డిసెంబరు 1న ఆదివారం హైదరాబాదులో జరిగె సింహ గర్జన భారీ బహిరంగ సభకు వందలాదిగా మాల కుల బాంధవులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మేరుగు కుమార్, నూకల దయాకర్, కోల ప్రసాద్, తీగుట్ల కృష్ణ, సంకెన్ల రాజ్‌కుమార్, దేవి అంజనేయులు, రావుల సందీప్, గజ్జెల్లి సతీష్, కాసర్ల కిరణ్, నంది శ్యామ్ పాల్గొన్నారు.

మెడికల్ హబ్‌గా పారిశ్రామిక ప్రాంతం

యైటింక్లయిన్‌కాలనీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తున్నట్టు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి రాజేష్ పేర్కొన్నారు. నర్సింగ్ కాలేజీ మంజూరుపై ఆదివారం కాలనీలో మంత్రులు రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మారెల్లి రాజిరెడ్డి, శంకర్‌నాయక్, జక్కుల దామోదర్‌రావు, సత్యనారాయణరెడ్డి, చక్రపాణి, మార్క రాజు, అనుము రాములు, కిషన్‌నాయక్, ఆకుల రాజిరెడ్డి, దశరథం, అఫ్సర్ పాల్గొన్నారు.